## కావలి కనకపట్నం అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయి



**కావలి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** కావలి కనకపట్నం అయ్యే రోజులు దగ్గరలోనే వున్నాయని అందుకు నిదర్శనం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలేనని వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 34వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం 175వ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా 34వ వార్డు ఇన్‌చార్జులు గుర్రం వెంకటేశ్వర్లు(జివి), పుల్లా శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో వీరిని మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో, భారీ బాణాసంచాలు పేల్చి, హారతులు పట్టి క్రేన్ సహాయంతో భారీ గజమాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ కళుగోళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పట్టుబట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ తీసుకురావడం జరిగిందన్నారు. వీటి ద్వారా కావలి నియోజకవర్గంలో ఎంతోమంది ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్దిపొందుతారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. వాలంటీర్ల వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేరుగా ప్రజల వద్దకు పాలన తీసుకురావడం జరిగిందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఏమేమి చేశామో వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏవైనా లోపాలు వున్నా, సమస్యలు వున్నా వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య చిన్నచిన్న పొరపాట్లు సహజమని వాటన్నింటిని పరిష్కరించుకొని 2024 ఎన్నికలకు వెళతామన్నారు. 2024 ఎన్నికల్లో నెల్లూరు ఎంపి స్థానానికి తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని, ఎంపిగా నన్ను, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**బిట్రగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు కమ్మపాళెం దళితవాడకు చెందిన ఏగూరి జగన్‌కుమార్(27) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఏగూరి సునీల్ ఆదివారం బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుడు జగన్‌కుమార్ శనివారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో మోటార్‌సైకిల్ మీద ఇంటి నుండి బయలుదేరి భాస్కరగిరివారికండ్రిక గ్రామంలో మోటార్‌సైకిల్‌కి పెట్రోలు పోయించుకున్నాడు. ధర్మవరం గ్రామంలోని తన బంధువుల ఇంటికి బయలుదేరగా కొద్దిసేపటికే భాస్కరగిరివారికండ్రిక రోడ్డులో కాలువ వద్ద బైక్‌తో సహ పడిపోయి స్పృహ తప్పిపోయి వుండటంతో గ్రామస్తులు తమకు సమాచారం అందించారు. 108 వాహనంలో నెల్లూరుకు తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారని తెలిపారు. మృతుడికి బలమైన గాయం తగలడం గమనిస్తే ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొని వుండి వుంటుందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## వేదగిరి బ్రహ్మోత్సవాలకి ఆహ్వానం



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ వరకు జరగనున్న ఏకాహ్నిక దీక్ష క్షతుయుత బ్రహ్మోత్సవాలకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిని దేవస్థానం చైర్మన్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.గిరికృష్ణ తదితరులు ఆహ్వానించారు. ఆదివారం నెల్లూరు ఎంపీ కార్యాలయంలో ఆహ్వానపత్రిక అందజేశారు. దేవస్థాన అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 4వ తేదీ ఉదయం యాగశాలలో విశేష హోమాలు, కుంభారాధన, మహా పూర్ణాహుతి, మహాసంప్రోక్షణ, కుంభాభిషేకం, తీర్థప్రసాద వియోగం, మహాదాశీర్వాదం వంటి విశేష కార్యక్రమాలు, అంకురార్పణ ఉత్సవం, 5వ తేదీ ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు తప్పర ఉత్సవం, గిరి ప్రదర్శన, గరుడసేవ, కళ్యాణోత్సవం, రథోత్సవం, చక్రస్నానం, చర్సర ఉత్సవం, బలిహరణ, ధ్వజారోహణ, పూర్ణాహుతి, కుంభవాహన వంటి ప్రత్యేక ఉత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## భక్తి శ్రద్దలతో గోపూజ



**బుచ్చి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోదండరామస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న బాలాలయ ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా అత్యంత భక్తి శ్రద్దలతో గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి పర్యవేక్షిస్తున్నారు.
నేడు పూర్ణాహుతి కోదండరామస్వామి సన్నిధిలో జరుగుతున్న బాలాలయ ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా సోమవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొనిస్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

## కసుమూరు దర్గాలో ప్రసన్న ప్రత్యేక పూజలు



**కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదివారం కసుమూరు దర్గాను సందర్శించి మస్తావన్‌వలికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మత పెద్దలు కసుమూరు దర్గా యొక్క విశిష్టతను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం దర్గా మత పెద్దలు ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఆనెమడుగులో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన వేమిరెడ్డి

**కావలి రూరల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆనెమడుగు గ్రామంలో వైసిపి యువనాయకుడు భరత్‌రెడ్డి ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆదివారం వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సందర్శించారు. తొలుత వైసిపి నాయకులు, కార్యకర్తలు హైవే అండర్ బ్రిడ్జి వద్ద ఎంపి వేమిరెడ్డికి మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో, భారీ బాణాసంచాలతో, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలో భరత్‌రెడ్డి ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమంలో వేమిరెడ్డి పాల్గొని గ్రామస్తులకు భోజనం వడ్డించి వారితో సరదాగా ముచ్చటించారు. వైసిపి నాయకులు భరత్‌రెడ్డి, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, ఇతర ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెంకాయల అంగడి వివాదం హత్యకు దారి తీసింది





**కోవూరు సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** ఆలయ ప్రాంగణంలో టెంకాయల అంగడి పెట్టుకునే సందర్భంగా చెలరేగిన ఘర్షణ చిలిచిలికి గాలివానగామారి ఇరు వర్గాల కర్రలతో దాడులు చేసుకున్న సంఘటనలో వాటర్ ట్యాంకులో ఆపరేటర్ గా పనిచేస్తున్న పఠాన్ సందాని భాషా తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతి చెందగా, రైల్వే బాషాకు తీవ్రగాయాలు కావడంతో పరిస్థితి ప్రమాదంగా మారడంతో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటన కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామ సమీపంలోని శనిశ్వర ఆలయం ప్రాంగణంలో ఆదివారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న కోవూరు సి.ఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ రంగనాద్‌గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఆలయ ప్రాంగణంలో శివా అనే వ్యక్తి అక్కడ పనిచేస్తున్న పూజారులు, వినోద్, వెంకయ్య, రామయ్య మధ్ద వాదోపవాదాలు జరిగాయి. ఈనేపద్యంలో టెంకాయలంగడి నిర్వహిస్తున్న రమణయ్యకు వ్యతిరేఖంగా వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ సంఘటనలో శివా సందాని బాషా, రైల్వే బాషాలను మధ్యవర్తులుగా తీసుకొని వచ్చారు.

ఈ నేపద్యంలో ఇరువర్గాలకు ఘర్షణ జరిగాయి. రమణయ్య ప్రసాద్, రవిలు రైల్వేబాషాను, సందానిభాషాలను కర్రతో దాడి చేశా రు. ఈనేపద్యంలో సందాని బాషా మృతి చెందగా రైల్వే బాషా ఆసుపత్రిలో ప్రమాదస్దితిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మార్టరంకి తరలించారు.

# ప్రజలను కాపాడే భాధ్యత టీడీపీదే




**నెల్లూరు సెప్టెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** ప్రజలను కాపాడాల్సిన భాద్యత టీడీపీ ప్రభుత్వం, నారా చంద్రబాబునాయుడుదేనని అందులో భా గంగానే బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు ఉద్ఘాటించారు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలో గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో నారాయణ 3, 16, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో చంద్ర బాబు 2024లో టీడీపీ అధికారంలోకి వస్తే ప్రజల కు ఏమి చేస్తామో చెప్పడం జరిగిందన్నారు. అం దులో ప్రత్యేకించి మహిళలకు నాలుగు సంక్షేమ పథకాలను ఇవ్వనున్నామన్నారు. ఆ పథకాల గురించి నగరంలో మహాశక్తి చైతన్య రథయాత్రలో ఇంటింటికి వెళ్ళి వివరించామాని తెలిపారు. ప్రస్తుతం బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఒక్క మహిళలకే కాకుండా ఇంటిల్లిపాది వారికి ఏమేమి సంక్షేమ పథకాలు అందిస్తామో కరపత్రాల రూపంలో తెలియచేయాలన్నారు. 45రోజులు జరిగే కార్యక్రమంలో పూర్తిగా వివరిస్తామన్నారు. వైసీపీ పథకాలు ఇస్తామని చెపుతూ అభివృద్ధిని మానేశారని ప్రజలు అంటున్నారన్నారు. చంద్రబాబు గతంలో చెప్పిన విధంగానే ఆదాయాన్ని పెంచాలని వచ్చే దాంతో అభివృద్ధి చేసి ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తానని చంద్రబాబు అంటున్నాడని నారాయణ తెలిపారు. అనంతపురం తక్కువ వర్షాలు పడే జిల్లాని దాంతో అక్కడ కియా మోటార్సు తీసుకు రావడం జరిగిందన్నారు. అక్కడ ఇండస్ట్రీ పెడితే ప్రజలకి ఉపాధి దొరుకుతుందని వారికి ఆదాయం పెరుగుతుందని, తద్వారా పన్నులరూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని దాంతో ఆ జిల్లాలో ఉన్న సమస్యలను తీర్చవచ్చని వివరించారు. అందులో భాగంగానే బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రజలకు పూర్తిగా టీడీపీ అధికారంలోకి వస్తానే ఏమి చేయబోతోందో తెలి యచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర నియోజ కవర్గ అధ్యక్షుడు మామిడాల మధు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసుల్ని అడ్డుపెట్టుకొని కేసులు పెడితే భయపడే వారు ఎవరూ లేరు



**కావలి రూరల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** పోలీసులను అడ్డుపెట్టుకొని కేసులు పెడితే భయపడే వాళ్లు ఎవరూ లేరని నీకు దమ్ముంటే నా ఎదురుగా, ప్రజలు ఎదురుగా వచ్చి మాట్లాడాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ సవాల్ విసిరారు. కావలి పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పసుపులేటి మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం కావలి రూరల్ మండలం రుద్రకోటకు పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమం కోసం వెళ్లడం జరిగిందన్నారు. స్థానికులు అనేక సమస్యలతో పాటు గ్రావెల్ అక్రమ తవ్వకాలు తెలియజేశారన్నారు. దీంతో గ్రావెల్ తవ్వకం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే తమకు సంబంధం లేదని తెలపడంతో ప్రజాధనం, గ్రావెల్ విషయాన్ని పోస్టర్ల ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అన్యాయాన్ని ప్రశ్నించినందుకు మున్సిపాల్టీ అధికారులు అక్రమ కేసులు పెట్టించడం జరిగిందన్నారు. నాతో పాటు ఆరు మందిపై కేసులు నమోదు చేశారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని కేసులు పెడితే భయపడే వాళ్లు ఎవరూ లేరని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అక్రమాలు చూస్తూ ఇక మీదట ఊరుకునేది లేదని హెచ్చరికలు చేశారు. రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి నేను ఏమి సేవ చేసానో ఏ గ్రామానికి వెళ్లినా చెబుతారన్నారు. అటువంటి నన్ను ప్యాకేజి స్టార్ అని ఎమ్మెల్యే అనడం సరైన పద్ధతి కాదన్నారు. నేను పాకిస్థాన్ నుండి వచ్చి ఇక్కడ పోటీ చేయలేదని దమ్ము, ధైర్యం వుంటే నా దగ్గర కానీ ప్రజల వద్దకు కానీ వచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. నీలాగా అక్రమంగా గ్రావెల్, ఇసుక మాఫియా చేయడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే అండతో అక్రమాలు, అక్రమ కేసులు బనాయించడం మానుకోవాలని మేము కూడా ప్రైవేట్ కేసులు వేసి కోర్టులు చుట్టూ తిరిగేలా చేయగలమన్నారు. మాకు సంస్కారం వుంది కాబట్టి వదిలేస్తున్నామన్నారు. నాలుగు నెలల్లో నేను ఎమ్మెల్యే అవుతానని అప్పుడు కూడా అధికారులు ఇక్కడ పనిచేయాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి పోస్టర్లను తీస్తున్నారని అధికారులు ప్రజల కోసం పనిచేయాలని ఎమ్మెల్యే కోసం కాదని హెచ్చరించారు. మీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు సిగ్గులేకుండా ఇలాంటి పనులు చేస్తున్నారన్నారు. మీ తప్పుల్ని, దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పోలీస్ బందోబస్తు లేకుండా గ్రామాలలో ఎమ్మెల్యే వెళితే మిమ్మల్ని తరిమికొడతారన్నారు. అక్రమ కేసులు పెట్టినందుకు కోర్టు పోలీసులకు మొట్టికాయలు కూడా వేసిందని తెలిపారు. వందల కేసులు కాదు వెయ్యి కేసులు పెట్టినా ఇక్కడ ఎవరూ భయపడరని ప్రజా సమస్యలపై పోరాడుతూనే వుంటానని తెలిపారు. ఈ సమావేశంలో పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## యాసిడ్ దాడికి గురైన బాధితులకు బెస్ట్ వాకర్స్ ఆర్థిక సహాయం



కావలి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీలో యాసిడ్ దాడికి గురైన ఉమర్, అతని చెల్లెలు ఉమర్‌బేగ్‌లకు ఆదివారం బెస్ట్ వాకర్స్ 16 వేల రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అధ్యక్షులు టి.వి.శేషయ్య, ఉపాధ్యక్షులు మిడతా రమేష్, సభ్యులు గోపాల్, మనోహర్‌రెడ్డి, బత్తిన శ్రీనివాసులు, సుంకు కృష్ణ, హరిబాబు, క్లాత్ శ్రీను, ఆర్టీసి బాష, కొండపల్లె శ్రీనివాసులు, వెంకయ్య, సభ్యులు పాల్గొన్నారు.

## గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను అడ్డుకున్న మాలేపాటి



కావలి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త కావలి నియోజకవర్గంలోని దగదర్తి విమానాశ్రయ భూముల్లో గ్రావెల్‌ను అక్రమంగా తవ్వి తరలిస్తున్న టిప్పర్లను ఆదివారం టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. ప్రజల పక్షాన ఈ సమస్యపై పోరాడేందుకు వచ్చానన్నారు. దీనిపై చర్యలు తీసుకొని గ్రావెల్ మాఫియాని అంతం చేసే వరకు అలుపెరగని పోరాటం చేస్తానని హెచ్చరించారు. గ్రావెల్ మాఫియాపై అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా వున్నారో అర్థంకావడం లేదన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికార వైసిపి నాయకులు యధేచ్ఛగా గ్రావెల్ దోపిడీ చేస్తున్నారన్నారు. రాత్రింబవళ్లు వందలాది టిప్పర్లు, జెసిబిలతో గ్రావెల్ తరలిస్తున్నారని అధికార యంత్రాగం, మైనింగ్ శాఖ చోద్యం చూస్తుందని దుయ్యబట్టారు. ఈ గ్రావెల్ మాఫియా కావలి ఎమ్మెల్యే అండదండలతో విచ్చలవిడిగా సాగుతుందని దీనికి చరమగీతం పాడేంతవరకు పోరాటం చేస్తూనే వుంటానని మాలేపాటి హెచ్చరికలు చేశారు.

## కోవూరు ట్రాఫిక్ సమస్యలపై ఎస్సై స్పెషల్ డ్రైవ్



**కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కోవూరు ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య నానాటికి పెరిగిపోవడంతో దీనిపై కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆదివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక బజార్ సెంటర్‌లోని దుకాణదారులు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. షాపుల యాజమానులు తమ షాపుల ముందు అడ్డదిడ్డంగా రోడ్డుపైకి వాహనాలను పార్క్ చేయకుండా ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని సహకరించాలన్నారు. వాహనదారులు కూడా తమ వాహనాలను రోడ్డుకు ఎడమవైపే పార్క్ చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నిబ్ధనలకు విరుద్దంగా అధిక వేగంతో ప్రయాణిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా సైలెన్సర్లు ఏర్పాటుచేస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వాహనదారులు పూర్తిగా సహకరించాలన్నారు. హెడ్ కానిస్టేబుల్‌ప్రసాద్, కానిస్టేబుల్ సునీల్, ఉన్నారు.

## వైసిపి తీర్ధం పుచ్చుకున్న టిడిపి వార్డు మెంబర్



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు పంచాయితీలో ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా 12 వవార్డు మెంబర్‌గా గెలిచి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లిన తాడిపత్రి కృష్ణవేణి టిడిపిని వీడి నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, పిడుగు మధు, తిరుమలేష్, ఆద్వర్యంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,కోవూరు నియోజకవర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఎమ్మెల్యే ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## వాలంటీర్‌ని ప్రశంసించిన గ్రామస్తులు



**బిట్రగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామానికి చెందిన వాలంటీర్ తాళ్ళూరు శ్రీనివాసులు గ్రామంలోని వితంతువు తీవ్ర అనారోగ్యంతో కావలి కందుకూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నడవలేని స్థితిలో వుంది. ఈ విషయం తెలుసుకున్న వాలంటీర్ కావలికి వెళ్లి సామాజిక భద్రత పెన్షన్ ఆమె అందజేసినందుకు గ్రామస్తులు ప్రశంసించారు.

## ఆదరణ కేంద్రంలో అనాధలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

**బిట్రగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వా మిపాళెంకు చెందిన యం.ఏడుకొండలు వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు ముంగమూరులోని ఆదరణ కేంద్రంలో బియంఆర్ యువసేన షమీవుల్లా మిత్ర బృందం సహకారంతో అనాధలకు ఆదివారం దుప్పట్లు, ఆహార పొట్లాలను పంపిణీ చేశారు.ఆదరణ కేంద్రం డైరెక్టర్ కె.సింహాద్రిరావు, బియంఆర్ యువసేన షమీవుల్లా మాట్లాడుతూ ఏడుకొండలు వర్ధంతిని పురస్కరించిన ఆయన సతీమణి రమణమ్మ, కుటుంబ సభ్యులు అనాధలకు దుప్పట్లు, ఆహార పొట్లాలు అందించడం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు జానకిరామయ్య, ముతహర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆక్రమణల తొలగింపుల వైసిపి నాయకుల దుకాణాలు మినహాయింపు

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** ఏఎస్‌పేటలో దర్గా వీధిలో గత నెలలో రోడ్డు విస్తరణ అధికారులు చేపట్టారు. నగరాఖానా సెంటర్ నుండి ఆనకట్ట వరకు,దర్గా మొదటి గేటు నుండి దొరసానమ్మ మైదా నం వరకు ఉన్న అక్రమ కట్టడాలను జెసిబిలతో నిర్ధాక్షిణ్యంగా తొలగించారు .దర్గా రెండవ గేటు వద్దనున్న రాగిచెట్టు అరుగు వద్ద పంచాయతీ స్థలంలో ఉన్న మూడు దుకాణాలను పూర్తిగా జెసిబిలతో ధ్వంసం చేశారు. పగులగొట్టిన మూడు దుకాణలను ఆదివారం కట్టుకోమని రెవెన్యూ అధికారులు చెప్పారు .ధ్వంసం చేసిన మూడు దుకాణాల చోట వైసిపి నాయకులు మళ్ళీ కట్టడాలను ప్రారంభించారు.దాంతో వైసిపి నాయకులకు ఒక న్యాయం,స్థానికులకు ఒక న్యాయమా అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.వెంటనే అక్రమ కట్టడాలను నిలిపివేసి నాయకులకు తొత్తులుగా మారిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

**బిట్రగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** ప్రజలకు సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌రావు చెప్పారు. బోగోలు మండలం ఏనుగులబావి గ్రామంలో ఆదివారం పల్లెపల్లెకు పసుపులేటి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన స్వగ్రామమైన బోగోలు మండలం అభివృద్ధి చెందడంలో చాలా వెనుకబడి వుందని తెలిపారు.తన ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని తెలిపారు. రానున్న రోజుల్లో కావలి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నానని నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు ముందు వుంటానన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చి ప్రజల సొత్తును దోచుకునేందుకు కాదని సొంత మండలంతో సహా కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో వున్నానన్నారు. కరోనా లాంటి కష్ట సమయాల్లో కూడా ప్రజల బాగోగులు చూసేందుకు ఏ నాయకుడు తమ ప్రాణాలు పోతాయని బయటకు వచ్చి చూడలేదని తన ట్రస్ట్ ద్వారా నిత్యావసర సరుకులు అందించానన్నారు. పనులు లేని వారందరికి ఇబ్బందులు కలగకుండా ఆహారాన్ని, నిత్యావసర సరుకులు అందించానన్నారు. గ్రామాలలో సరైన రోడ్లు లేవని ఎక్కడ సమస్యలు అక్కడే వున్నాయన్నారు. గ్రామస్తులు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్దంగా వుంటానన్నారు. ఏనుగులబావికి విచ్చేసిన పసుపులేటి సుధాకర్‌కు మహిళలు హారతి పట్టి ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట పిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు, పసుపులేటి సుధాకర్ అభిమానులు పాల్గొన్నారు.

## 78వ సారి రక్తదానం చేసిన దేవిరెడ్డి



కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : కోవూరు కు చెందిన సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు , సంఘ సేవకుడైన దేవిరెడ్డి సురేష్‌రెడ్డి రెడ్‌క్రాస్‌లో 78వ సారి రక్తదానం చేశా రు. ప్రతి సంవ త్సరం సెప్టెంబర్‌లో తిరుమల పాద యాత్రకు ముందుగా రక్తదానం చేయడం సురేష్‌రెడ్డి ఆన వాయితీగా పెట్టుకున్నారు. ఇప్పటికే ఆయన రక్తదానంపై యువతలో అవగాహన కల్పించడమే కాకుండా మృతి చెందిన వారు స్వచ్ఛందం గా తమ కళ్లను దానం చేసేలా వారి కుటుంబ సభ్యులను కూడా ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారు. బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి అజయ్, రక్తదాన కమిటీ నిర్వాహకులు మలిరెడ్డి కోటారెడ్డి, మోటివేటర్ సాయి ఉన్నారు.

## చెరువు కాదు పాఠశాల



ఉలవపాడు,సెప్టెంబర్3,ప్రభాతవార్త మండలపరిధిలోని చాకిచర్ల పంచాయతీకి చెందిన సుబ్బరాయుడు సత్రం గ్రామంలో ఉన్న ప్రాధమిక పాఠశాల పరిస్థితి మరింత అద్వానంగా తయారయింది చిన్నపాటి జల్లులకు పాఠశాల ప్రాంగణంలోకి నీరు చేరి చెరువును తలపిస్తుంది దీనిపై పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న ఉపయోగం లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల యొక్క తీరును మెరుగుపరిచే విధంగా నాడు నేడు వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్న సందర్భంలో ఇలాంటి మారుమూల ప్రాంతాల్లో ఉన్న పాఠశాల వైపు కన్నెత్తి చూడకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని పలువరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతపిల్లలు చదువుకునే ఇలాంటి పాఠశాలను ప్రోత్సాహానికి కరువు అవడంతో పిల్లలను తల్లిదండ్రులు బయట ఉండే ప్రైవేటు పాఠశాలలు పంపించలేక ఇలాంటి నీటి కుంటలను తలపించే పాఠశాలల్లో వదిలి తాము పనులకు పోతే బిడ్డలకు ఏదైనా ప్రమాదం జరుగుతుందేమో అని భయంతో వారి పిల్లలను కూడా పనులకు తీసుకుని పోతూ బాల కార్మిక వ్యవస్థను తప్పనిసరి పరిస్థితుల్లో ప్రోత్సాహించవలసి వస్తుందని పలువురు తమ బిడ్డలను చదివించుకోవాలని తపన ఉన్నపటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమతోపాటు బిడ్డలను కూడా పనికి తీసుకుని వెళ్లక తప్పడంలేదని వాపోతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేసి తగు చర్యలు తీసుకోవాలని పలవురు కోరుకుంటున్నారు.

## ఇకనైనా మారండి



**కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా , అనుమానితులుగా రికార్డు కెక్కిన వారు అకనైనా తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సమాజంలో వివిధ కారణాల మూలంగా రౌడీలుగా కేడీలుగా ముద్ర పడిన వారు తమ తీరు మార్చుకుని సన్మార్గంలో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు.

## యానాదులను మోసం చేస్తున్న కులసంఘం వారిపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరుటౌన్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** యానాదులను మోసగిస్తున్న కుల సంఘాల నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన యానాదుల సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఆదివారం గిరిజన యానాదుల సంఘాలు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణం నక్కల వారి సెంటర్‌లో పద్మశ్రీ వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో యానాదుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల లక్ష్మణ్ శేఖర్ అధ్యతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు సంఘాల నాయకులు పాల్గొని భవిష్యత్ కార్యచరణపై చర్చించి తీర్మానాలను ప్రవేశపెట్టారు. స్వార్థరాజకీయాల కోసం కొంతమంది జాతి ముసుగులో పదవుల కోసం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలు గమనించాలన్నారు. జాతి కోసం నిరంతరం పని చేసే సంఘాలకు చేయూతనివ్వాలని పలు తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాల్లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదులకు చట్టసభల్లో సరైన ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి సౌకర్యాలను కల్పించాలని తీర్మానించారు. ప్రతి నెలా వివిధ సమస్యల మీద అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని తీర్మానించారు. కొందరు సంఘాల పేరుతో డబ్బులు వసూలు చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడుమల రామచంద్రయ్య, రాష్ట్ర కోశాధికారి బొజ్జా రాకేష్‌బాబు, యానాదుల మహానాడు జిల్లా అధ్యక్షులు ఇండ్ల రవి, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చౌటూరు శీనయ్య, వెన్నెలకంటి రాఘవయ్య, ఆశయ సాధన సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కొమరగిరి మహేంద్ర, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి చిట్టేటి శ్రీనివాసులు, యానాది సమైక్య నాయకురాలు సత్యవతమ్మ, వీసీకే పార్టీ నాయకురాలు ప్రమీల, యానాదుల సేవా సంఘం అధ్యక్షులు నంబూరు శ్రీనివాసులు, వెన్నెలగంటి రాఘవయ్య ట్రస్ట్ సభ్యులు పొట్లూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మీ అభివృద్ధే నా ధ్యేయంగా పనిచేస్తా

**నెల్లూరు సెప్టెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** మీ అందరి అభ్యున్నతే నా ధ్యేయంగా పనిచేస్తానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గంలోని 20, 21 డివిజన్ల పరిధిలో నక్కలగుంట, ఏరుకులపాళెం, భక్తవత్సలనగర్‌లలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత 9ఏళ్ళుగా నిరంతరం ప్రజల్లో ఉన్నా పార్టీలకు అతీతంగా నాకు మద్ధతు ఇస్తున్న మీదంరికి పాదాభివందనమన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ గ్రంధాలయ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చేజర్ల మహేష్, కవిత, డి మల్లి, పి రవి, దేవిడ్‌రాజా, ఛాన్‌బాషా, కందిరాజు వెంకటసుబ్బరాజు, సాయిబాబా, శాంతి, మణికంఠ, నవీన్, బాలు, కిషార్, రమణయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ పసుపు జెండా ఎగురవేద్దాం

**నెల్లూరు సెప్టెంబర్ 3, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రెపరెపలాడే పనిచేద్దామని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 35, 12 డివిజను చెందిన పలువులు కోటంరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో టీడీపీ తీర్ధం పుచ్చుకున్నారు, ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీలో చేరుతున్న వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే చంద్రబాబునాయుడుని సీఎం చేయాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన్నెం పెంచలనాయుడు, చంద్రనాగ్, బి రవి, మస్తాన్, షేక్ షంషుద్దీన్, మురళి, టి జయవర్ధన్, ప్రభాకర్‌రెడ్డి, ఎం మధుసూదన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష గడపల విజయోత్సవం ఈ నెల 7న



**కోవూరు , సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలం మైపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించాల్సిన లక్ష గడపల విజయోత్సవ కార్యక్రమాన్ని వాతావరణం సరిలేని కారణంగా వాయిదా వేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ లక్ష గడపల విజయోత్సవ కార్యక్రమాన్ని 7వ తేది సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని,ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తెలుసుకోవాలని ఈసందర్భంగా ఆయన పేర్కొన్నారు. 7వ తేది జరిగే కార్యక్రమానికి అందకూ పాల్గొనివిజయవంతంచేయాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## నెల్లూరు జిల్లా ఓసీసీఐ కోర్ కమిటీ నియామకం




**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు3, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఓసీసీఐ కోర్ కమిటీ సభ్యులు నియామకం జరిగిందని ఓసీసీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు ప్రకటించారు. ఆదివారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కమిటీలో యాక్టివ్ సభ్యులుగా నమోదు అయి ఉన్న చంద్రగిరి రమణయ్యను జిల్లా కమిటీ అధ్యక్షునిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. గత అధ్యక్షులుగా ఉన్న చల్లా రమణయ్య మృతి చెందటంతో అధ్యక్ష స్థానం ఖాళీగా ఉండటంతో ఈ నిర్మాణం చేపట్టినట్లుగా ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా కమిటీ సభ్యులందరూ చంద్రగిరి రమణయ్య నియామకం పట్ల శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన చెప్పారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న చల్లా లక్ష్మయ్య స్టేట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేయడం వలన ఆయన స్థానంలో ఇర్ల నిరంజన్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రగిరి శ్రీనివాసులుని నియమించడం జరిగిందన్నారు. జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.గణేష్‌ని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సూర కృష్ణని నియమించడం జరిగిందన్నారు. ఈ నియామకాలు అడహక్ బేసిస్‌గా మాత్రమే చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో నేషనల్ చీఫ్ ఆర్గనైజర్ నరసింహారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన వైసిపినేత



**ఉదయగిరి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలో సర్పంచ్ గుల్లపల్లి కల్పన ,రమేష్ నూతనంగా నేర్మించుకున్న గృహప్రవేశానికి గండిపాళెం వైసిపినాయకులు పాముల రమణయ్య హాజరైయ్యారు.ఈ సందర్భంగా గొల్లపల్లి ,కల్పన రమేష్ ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రాపల్లి తిరుపతి,పాముల రాజా,గోపి, ఘపూర్,కొండయ్య తదితరులున్నారు,

## వైద్యఖర్చులకు ఆర్ధిక సహాయం



**ఉదయగిరి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన చప్పలి సుబ్బరాయుడు గత కొన్ని రోజులుగా పక్షవాతానికి గురై బాధపడుతున్నారు.ఈవిషయం తెలిసి మన పౌండేషన్ చైర్మన్ మన్నెటి వెంకటరెడ్డి,ఆదివారం బాదితుడి గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా 5 వేల రూపాయాలు అందించారు. అదే విధంగా మండలంలోని దుర్గంపల్లి గ్రామానికి చెందిన భత్సల వెంకటసుబ్బమ్మకు ఇంటి మరమ్మత్తులకు 7 వేల రూపాయలు ఆర్ధిక సహాయం అందించారు.ఈకార్యక్రమంలో రంతుజానీ,బాబు,శ్రీను,హర్షద్,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి నాలుగు గొర్రెలు మృతి



**సైదాపురం, సెప్టెంబరు 3,ప్రభాతవార్త** పొలంలో ఓ వ్యక్తి గొర్రెలు కాస్తుండగా గొర్రెలపై పిడుగు పడటంతో నాలుగు గొర్రెలు మృతి చెందిన సంఘటన సైదాపురం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని చీకవోలు అరుంధతి వాడకు చెందిన వంగపాటి కోటయ్య అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న పొలంలో అతనికి సంబందించిన గొర్రెలను కాస్తుండగా శనివారం సాయంత్రం పడిన వర్షానికి ఆ గొర్రెలపై పిడుగు పడింది. దీంతో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. కోటయ్య మాట్లాడుతూ తన గొర్రెలు మేపుతూ జీవనం సాగిస్తున్నాని, ప్రభుత్వం ఏదైనా ఆర్ధిక సహాయం చేయాలని కోరారు.

## అధ్వాన్నంగా మడపల్లి రహదారి



**చేజర్ల, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండ లంలోని మడపల్లి గ్రామ ఆర్‌అం డ్‌బి రహదారి కొద్దిపాటి వర్షాలకే అధ్వాన్నంగా బురదమయంగా తయారుకావడంతో వాహనచోదకులు ఈ రహదారిపై ప్రయా ణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. గుంటలమయంగా సు మారు 2కిలోమీటర్ల బురద మయంగా అ ధ్వాన్నంగా గ్రామంలో ఉండడంతో టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ ప్రయాణీకులు తీవ్ర అవస్థలు ఎదుర్కొం టున్నారు. ఈర హదారిపై పాద చారులు నడవిఆలన్నా రొచ్చులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రాత్రి సమయాల్లో వర్షపునీరు గుంటలో చేరడంతో గుంటలు కనిపించక టూవీలర్స్ ప్రయాణీకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి ఆర్‌అండ్‌బి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమస్యల వలయంలో పెనుబల్లి గ్రామం : పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** మండలంలోని పెనుబల్లి గ్రామం సమస్యల వలయంలో కొట్టు మిట్టాడు తుందని టిడిపి కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆరోపించారు.పెనుబల్లి గ్రామంలో ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామంలో డ్రైనేజి సమ స్య,త్రాగునీటి సమస్యకొట్టు మిటాడుతున్నా అధికారులు,పాలకులు పట్టించుకోలేదని విమర్శించా రు.గిరిజనకాలనీ, హరిజనవాడ ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని అన్నారు. గత ప్రభుత్వం హ యంలో మూడు బోరు పాయింట్లు వేయడం జరిగింది.కామాక్షిబావిలో మూడు బోర్లు వేయగా ప్రస్తుతం రెం డు బోర్లు చెడిపోయాయి.కేవలం ఒక్క బోరు మాత్రమే పనిచేస్తుంది. గ్రామ ప్రజలు సుమారు అరకిలో మీటర్‌కి వెళ్లి బావిలో నీళ్ళు చేదుకోవాల్సిన పరిస్థితి ఏర్పడందని అన్నారు.పెనుబల్లి దిబ్బను,పోతిరాజు దిబ్బను వైసిపినాయకులు ఎమ్మెల్యే అండదండలతో ఆ తిప్పను ఎత్తే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పెన్నానదికి వరదలు వచ్చిన సమయంలో ఆదిబ్బ ప్రజల్ని కాపాడింది.అటువంటి తిప్పను ఎత్తివేసేందుకు వైసిపినాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పెనుబల్లిలో వరదలు వచ్చిన సమయంలో పెనుబల్లికి ముఖ్యమంత్రి వచ్చినప్పుడు గ్రామ ప్రజలు తిప్పను ఎత్తివేయవద్దని కూడా చెప్పడం జరిగిందని అన్నారు. మండలంలో అనేక గ్రావిల్ తిప్పలు కనుమరుగైపోతున్నాయని ఆయన ఆరోపించారు. పెనుబల్లి తిప్పను ఎత్త కుండా టిడిపి అడ్డుకుంటుందని ఆయన తెలిపారుజిల్లా రైతు విభాగం నాయకులు అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కొడవలూరు మండల నాయకులు మదన్‌మోహన్, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణ,తాళ్ల నరసింహస్వామి,బండ్ల కొండయ్య,దుగ్గిశెట్టి హరినాద్,దశరద్,పెనుబల్లినాయకులు బాస్కరయ్య,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**అనంతసాగరం, సెప్టెంబర్3, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు అర్హత కలిగిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధనరావ్ ఆదివారం తెలిపారు. రేవూరులో 2, లింగంగుంటలో 1, దేవరాయపల్లి లో1, కొత్తపల్లిలో 1 వాలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 18నుండి 35సంవత్సరాల లోపు యువతీ యువకులు 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు 3వ తేదీ నుండి 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 6న దరఖాస్తులు పరిశీలన , 7న ఎంపికైన అభ్యర్థుల వివరాలుతెలియజేసి 11వ తేదీ నియామక పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు.

## 8న బిట్రగుంట జరిగే నిరసను జయప్రదం చేయండి

**బిట్రగుంట, సెప్టెంబరు 3 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వున్న రిజర్వేషన్ కౌంటర్ తీసివేయడంతో పాటు టికెట్ బుకింగ్‌ను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 8న బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోగోలు బజారు సెంటర్ నుండి బిట్రగుంట స్టేషన్ వరకు జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని అభివృద్ధి కమిటీ పిలుపునిచ్చింది. బోగోలు బజారు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం రాత్రి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వున్న సదుపాయాలు తొలగిస్తూ ఎంతో చరిత్ర వున్న బిట్రగుంట ఖ్యాతిని క్రమంగా తుడిచిపెట్టుకునే విధంగా రైల్వే శాఖ నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.కరోనాకు ముందు ఆగే రైళ్లకు హాల్టింగ్ ఎత్తివేస్తూ నిర్వీర్యం చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ ప్రతినిధులు చల్లా నరహరి, డాక్టర్ ఆనంద్‌సాగర్, బత్తుల రవిచంద్ర, దాసరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.